ఉషోదయ ఆర్ట్స్ వెనిగండ్ల



# ఉత్తిష్ఠ భారతి

సాంఘిక నాటిక

రచన : విద్యాధర్ మునిపల్లె

దర్శకత్వం : నాగిరెడ్డి పులగం

# ఉత్తిష్ఠ భారతి

**(స్పాట్‌లైట్ భరతమాత ఫోటోమీద కేంద్రీకృతమై ఉంటుంది. బ్యాక్‌గ్రౌండ్‌లో వందేమాతరం గీతం మొదలౌతుంది. దశరథ్ మీద స్పాట్‌లైట్ చాలా డిమ్‌గా వెలుగుతుంటుంది. అతను ఏదో రాసుకుంటుంటాడు. ఆ గీతం మంద్రస్థాయిలో వినిపిస్తుండగా వెనుక నుంచి )**

ప్లేబ్యాక్ : 200 సంవత్సరాలు విదేశీపాలకుల కబంద హస్తాల్లో బంధించిబడిన భరతమాతను స్వేచ్ఛా స్వతంత్రాలతో పునరుజ్జీవింప చేయటానికి తమ ధన,మాన,ప్రాణాలను అర్పించిన త్యాగధనులు ఎందరెందరో.! ఇందరి త్యాగఫలాలతో ఏర్పడిన స్వతంత్ర,గణతంత్రభారతావని ప్రభుత్వం, పార్లమెంటు, న్యాయవ్యవస్థ, పత్రికా వ్యవస్థలని నాలుగు మూలస్థంభాలతో ప్రజాస్వామ్య సౌధంగా విరాజిల్ల వలసి వుంది. కానీ నేడు ఈ నాలుగు వ్యవస్థలూ కలుషితమై, సమాజంలో అవినీతి వృక్షాలుగా అవతరించి, వాటినీడలో ఉన్న ప్రజలకు విషపూరితమైన వాయువుని అందిస్తూ ధన, మాన,ప్రాణాలను హరిస్తున్నాయి. ఇటు వంటి ప్రమాదకర పరిస్థితుల్లో కూడా ఏమీ పట్టనట్లు నిద్రిస్తున్న సామాన్య ప్రజలను, నిద్రనటిస్తున్న మేధావి వర్గాన్ని అదిలించి మేల్కొలిపి, చైతన్యపరచేందు ముందుకొచ్చే వారు ఎవరు? ఎవరు? ఎవరు?

**( అమర వీరులకు జోహార్లు అర్పించే విధంగా పిగిలీ వినిపిస్తుంది.**

భరద్వాజ తన గదిలోంచి పూలమాల చేతిలోకి తీసుకొని వేదికపైకి వస్తాడు. తన పెద్దకొడుకు ఫోటోకు దండవేస్తాడు..భరద్వాజమీద స్పాట్‌లైట్ ఆగిపోతుంది. భరతమాత మీద స్పాట్‌లైట్ ఆగిపోతుంది. దశరథ్ మీద మాత్రం వెలుగుతునే వుంటుంది. ల్యాప్‌టాప్‌లో దశరథ్ వర్క్ చేస్తుంటాడు. మెల్లిగా లైట్లన్నీ వెలుగుతాయి.)

# 1.వ సీన్

(దశరథ్ సిస్టమ్ ఆపరేటింగ్ చేస్తుంటాడు. లాప్‌టాప్ నుండి ఇయర్‌ఫోన్స్ డిస్కనెక్ట్ చేస్తాడు. సిస్టమ్ నుంచి మెమొరీ కార్డ్ తీసి టేబుల్‌మీద పెట్టిన అలారం క్లాక్ ఓపెన్ చేసి అందులో దాన్ని దాస్తుంటాడు. ఇంతలో మాలతి బయటనుండి వస్తుంది.)

మాలతి : ఇంకా ప్రెస్‌కి వెళ్ళలేదా..! ఏదో అర్జంట్ పనుంది.. త్వరగా బయటికెళ్ళాలన్నారు.?(ఆమె అడిగిన ప్రశ్నకు దశరథ్ ఒక్కసారిగా ఉలికిపడతాడు. తనను తాను తమాయించుకొని తిరిగి తన పనిలో తానుంటాడు. మాలతి దగ్గరికొస్తుంది.) మీకో విషయం తెలుసా.? మన పక్కింటి సరోజ లేదండీ, వరలక్ష్మీవ్రతం నోసిందట వాళ్ళాయనకు ప్రమోషనొచ్చేసిందట. ఇంకో విషయం తెలుసామీకు మన లైన్ చివరుంటుందే వనజ అది కూడా వరలక్ష్మీ వ్రతమే చేసిందటండీ అంతే వాళ్ళాయనకి లాటరీలో పదిలక్షలు తగిలాయట, ఏమండీ.. ఏమండీ.. మనం కూడా వరలక్ష్మీ వ్రతం చేద్దామండీ.! అమ్మవారు కరుణిస్తే మనం కూడా ఓ లాటరీ కొని, ఆ ఒక్క లాటరీ మనకే వచ్చి ఓ కోటిరూపాయలు, కాదు పదికోట్లు, వందకోట్లు మనకొస్తే...

ఈ అద్దె కొంపనుండి హాయిగా సొంతింట్లోకి మారిపోవచ్చు. దర్జాగా కాలుమీద కాలేసుకొని కూర్చోవచ్చు. ఏంటండీ నాదారిన నేను మాట్లాడుతుంటే మీరేంటి?

దశరధ : మనిషి ఆశాజీవి. అతని ఆశకు అంతం లేదు.

మాలతి : నాగురించేగా..! అయినా ఊరికే వస్తున్న సొమ్ముని ఎవరైనా కాదనుకుంటారా చెప్పండి.

దశరధ : ఒకళ్ళకి ఆ సొమ్ము ఊరికే వస్తోందంటే దాని వెనక ఎంతమంది ఆ సొమ్ముని పోగొట్టుకొని బాధపడు తుంటారో ఆలోచించాలి మాలతి. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు వస్తుందంటూ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రకరకాల మెడికల్ టెస్టులు చేయించుకొని అంగవైకల్యం పొందుతున్నారు. జీవితాంతం వాళ్ళలా బ్రతకాల్సిందే.

మాలతి : ఏం జరిగిందండీ..! ఏం మాట్లాడుతున్నారు మీరు.! నేనేమన్నాను.. మీరేమంటున్నారు.. నేనేదో కాసేపు సరదాకలా మాట్లాడితే...!

దశరధ : సరదా..! ఇప్పటి మన సరదా మాటలే కొందరి జీవితాల్లో నిజాలై కనిపిస్తున్నాయి మాలతీ.! మంది ఏడుపు కొంతమందికి సంతోషం. ఏ కొంతమంది సంతోషానికో ఎన్నో జీవితాల బలిదానం.

మాలతి : ఈరోజెందుకండీ ఇలా వున్నారు.

దశరధ : ఏంలేదు. నేనలా బయటికి వెళుతున్నాను. దీన్నిలోపలపెట్టు. **(లేప్‌టాప్ చూపించి బయటికెళ్ళబోతుంటాడు. ఇంతలో డోర్**

చప్పుడవుతుంది. దశరథ టెన్షన్ పడతాడు.) ఆగు. ఎవరో వచ్చారు. **(చెమట తుడుచుకుంటుంటాడు)**

మాలతి : మీకెందుకండీ అంత భయం.

దశరథ : అవన్నీ తర్వాత. చూడు నాగురించి అడిగితే నేను లేనని చెప్పి పంపించెయ్.! లోపలికి కూడా రానీకు. **(మాలతి తలుపు తీద్దామని వెళుతుంది. తలుపు చప్పుడు మాత్రం ఆగదు. దశరథ టేబుల్ కింద దాక్కోటానికి ట్రై చేస్తుంటాడు. మాలతి తలుపు తీసేలోపు తెరలోంచి "అమ్మా పాలు". అంటూ పాలవాడు అరుస్తాడు.)**

మాలతి : ఏంటి యాద్గిరి ఈరోజు ఇంతలేటు చేశావ్.

యాదగిరి : **(తెరలోంచే)** ఒకిల్లయితే అనుకోవచ్చుండీ..అన్నిళ్ళకీ నేనొక్కణ్ణే కదమ్మా.! సార్‌లేరామ్మా.!

మాలతి : **(దశరథ టెన్షన్ పడతాడు. మాలతి ఏం చెబుతుందో అని)** ఊరెళ్ళారు.

యాదగిరి : పాతబాకీ ఏమైనా ఇత్తారేమో అని. ఇంట్లో కూడా కష్టంగానే వుందమ్మా.!

మాలతి : నేను మాట్లాడతాలే.! **(తలుపు మూస్తుంది. టేబుల్ కిందనుంచి దశరథ్ లేచి బయటికొస్తాడు. భర్త అలా టేబుల్ కిందనుండి రావటం చూసి మాలతి ఆశ్చర్యపోతుంది.)** అక్కడేం చేస్తున్నారు? ఎందుకు భయపడు తున్నారు. తప్పేమైనా.!

దశరథ : లేదు.

మాలతి : మరెందుకా చెమటలు. నిజం చెప్పండి.! నాదగ్గర మీరేమైనా దాస్తున్నారా.!

దశరథ : అలాంటిదేం లేదు.

మాలతి : నాతోకూడా చెప్పకూడదా.!

దశరథ : చెప్తాను మాలతీ...! భార్యకన్నా భర్తకి మరో స్నేహితుడుండంటారు. నేనిప్పుడు చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో వున్నాను. ఏక్షణానైనా మృత్యువు నన్ను తీసుకెళ్ళచ్చు.

మాలతి : యేావండీ..!

దశరథ : అవును మాలతీ.! అన్యాయంగా అంగవైకల్యం పొందుతున్న అనేకమంది బాధితుల వైకల్యానికి కారణాల్ని ఇన్వెస్టిగేట్ చేసి న్యూస్ ఐటమ్ ప్రిపేర్ చేశాను. అది ఈరోజు నైట్ ప్రింట్ అవుతుంది.

మాలతి : మంచిదేగా..!

దశరథ : నేను ఎవిడెన్స్‌లు సంపాదించిన సంగతి అపోనెంట్స్‌కి తెలిసిపోయింది.

మాలతి : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగి జనాన్ని జాగృతం చేసేవాడే జర్నలిస్టని చెబుతూ, ఆ జర్నలిజానికే నిలువుటద్దంగా నిలిచిన మీరే ఈరోజు ఇలా భయపడుతున్నారా.!

దశరథ : నిజం గొంతు నులిమెయ్యాలని చూస్తున్నారు మాలతీ. నన్ను చంపైనా ఎవిడెన్స్‌లు సంపాదించాలని చూస్తున్నారు.

మాలతి : ఎవరు?

దశరథ : భద్రన్న. ఆ భద్రన్న అలాంటోడే. ఈరోజు రాత్రి పన్నెండు గంటలదాకా నేను దాన్ని దాచగలిగితే... పెద్ద డ్రగ్‌మాఫియానే బయటపడుతుంది.

మాలతి : మాఫియానా..!

దశరథ : అవును మాలతీ.! ఒక ఆరోగ్యవంతుడికి రోగాన్ని ఎక్కించి దానికి చికిత్స పేరుతో వీళ్ళు సృష్టించే మారణ హోమానికి సమిధలుగా పేదవాళ్ళని, నిరుద్యోగ యువతని వాడుకుంటున్నారు. వీళ్ళు చేసే ప్రయోగాలు వికటించి పాతిక సంవత్సరాలు కూడా నిండని యువతీ యువకులు వృద్ధులుగా మారుతున్నారు.. అంగవైకల్యం పొందుతున్నారు. అశువులు బాస్తున్నారు. డబ్బిస్తామని ఆశపెట్టి ఏమీ ఇవ్వకుండానే చేతులు దులిపేసుకుంటున్న ఆ వైట్‌కాలర్ బాస్టర్డ్స్ భాగోతాన్ని బయటపెట్టటానికి అన్ని ఎవిడెన్స్‌లు రెడీచేశాను. న్యూస్ ఐటమ్ ప్రిపేర్ చేశాను.

మాలతి : అంత రిస్క్ ..!

దశరథ : అవసరమే మాలతీ..! ప్రశ్నించటమే మర్చిపోయిన ప్రజలకు అండగా వుంటూ, నిద్రిస్తున్న వారి ఉత్తేజాన్ని ఉత్తిష్ఠపరచాల్సిన జర్నలిస్ట్‌గా అది నా బాధ్యత.

మాలతి : మరి జర్నలిస్ట్‌కెవరండీ అండ.

దశరథ : తనకు తానే అన్నీ.!

మాలతి : నమ్ముకున్న కుటుంబం.!

దశరథ : కొన్ని సందర్భాల్లో కోల్పోటానికీ సిద్ధంగా ఉండాలి. నేను భయపడుతున్నానని అనుకుంటున్నావా.! లేదు మాలతీ.! కూరలు తరిగేప్పుడు కత్తిని జాగ్రత్తగా వాడకపోతే తెగుతుందని తెలిసి కూరలు తరగటం మానేస్తామా. అదే కత్తి ఆత్మరక్షణకూ

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Uttisthabharathi

* * *